క్లుప్తంగా

నేడు మంత్రి పొంగులేటి పర్యటన


మాట్లాడుతున్న కొత్వాల శ్రీనివాసరావు

పాల్వంచ/పాల్వంచరూరల్: మండలంలోని ప్రభాత్‌నగర్, పాండురంగాపురం, రెడ్డిగూడెం గ్రామాల్లో శుక్రవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నారని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక అయ్యప్పనగర్‌లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం నందు పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారని ఈ పర్యటనలో అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకీ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, సామా జనార్ధన్ రెడ్డి, బాలినేని నాగేశ్వరరావు, వై.వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, వెంకటాచారి, సుందర్‌రావు, సత్యనారాయణ, నర్సింహారావు, శాంతి వర్ధన్, అశోక్, నాగరాజు, కోటి నాయక్, మధు, ప్రభాకర్, వెంకట రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన


శంకుస్థాపన కార్యక్రమంలో అధికారులు

సింగరేణి(కొత్తగూడెం): కార్మిక ప్రాంతమైన రామవరంలోని శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో నూతనంగా శివాలయం, శివాలయ, సుబ్రహ్మణ్య, అమ్మవార్ల ఆలయాల శంకుస్థాపన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కార్పొరేట్ సివిల్ జీఎం సూర్యనారాయణ, సోలార్ జీఎం జి.జానకిరామ్, ఏజీఎం సివిల్ రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు 'ఉపాధి' తనిఖీ మహాసభ

ఇల్లెందురూరల్: ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ మండల మహాసభను శుక్రవారం నిర్వహిస్తున్నట్టు ఏపీఓ శంకర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 29 పంచాయతీల పరిధిలో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు చేపట్టిన పనులకు సంబంధించి తనిఖీ బృందం సభ్యులు పంచాయతీల వారీగా తనిఖీలు నిర్వహించి నివేదిక సిద్ధం చేశారన్నారు. ఆయా నివేదికలను మండల మహాసభలో తనిఖీ బృందం సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొస్తారన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సభకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఉన్నతాధికారులు హాజరవుతారని, పనులు చేపట్టిన వ్యవధిలో బాధ్యతల్లో ఉన్న అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సకాలంలో మహాసభకు హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాల్వంచ: నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసే పనుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎన్పీడీసీఎల్ ఇన్‌చార్జ్ ఏడీఈ మధుబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా, నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు సబ్‌స్టేషన్‌లో 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయనుండగా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు మార్కెట్ ఏరియా, శ్రీనివాస కాలనీ, టీచర్స్ కాలనీ, గాంధీనగర్, ఒడ్డుగూడెం, పేటచెరువు, శ్రీనగర్ కాలనీ, కరకవాగు, సీతారం పట్నం ఏరియాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

అటకెక్కిన సంపద సృష్టి..

పంచాయతీల్లో మొక్కుబడిగా కంపోస్టు ఎరువు తయారీ
- ప్రక్రియపై కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ
- గ్రీన్ అంబాసిడర్ల తొలగింపుతో పూర్తిగా నిలిచిన ఉత్పత్తి


బాలాజీనగర్ వైకుంఠధామం వద్ద పేరుకుపోయిన చెత్త

ఇల్లెందురూరల్: పల్లెలను శుభ్రతకు నిలయాలుగా తీర్చిదిద్దాలని గత ప్రభుత్వం సంకల్పించింది. దీనికోసం ప్రత్యేక ప్రణాళికతో గ్రామాల్లో ఇంటింటి నుంచి తడి, పొడిచెత్తను వేర్వేరుగా సేకరించి కంపోస్టు ఎరువులుగా తయారు చేసి సంపద సమకూర్చాలని ప్రతీ గ్రామంలో సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించారు. ఇల్లెందు మండలంలోని 29 పంచాయతీల్లో ఒక్కో నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా రూ.2.5లక్షలు చొప్పున మొత్తంగా రూ.72.50 లక్షలు ఖర్చు చేశారు. కానీ నేడు ఆయా చోట్ల సంపద సృష్టి అటకెక్కగా నిర్మాణాలు నిరుపయోగంగా మారాయి.

నిర్దేశించుకున్న లక్ష్యం ఇదీ

ప్రతీ ఇంటి నుంచి చెత్తసేకరణ చేపట్టాలని గత ప్రభుత్వం ప్రతీ పంచాయతీకి ట్రాక్టర్‌ను కొనుగోలు చేయించారు. చెత్తను క్రమపద్ధతిలో సేకరించేందుకు ఇంటింటికి రెండు చెత్తబుట్టలను పంపిణీ చేసింది. ట్రాక్టర్ సహాయంతో మల్టీపర్పస్ వర్కర్లు ప్రతీ రోజు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలి. అక్కడ తడిచెత్తను ఎరువుగా తయారు చేసి అవెన్యూ ప్లాంటేషన్, హరిత హారం నర్సరీలలో మొక్కలకు వినియోగించాలి. మిగిలిన ఎరువును రైతులకు కిలో రూ.10 చొప్పున విక్రయించాలి. ఇలా వచ్చిన ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి వినియోగించాలి.

అమలుకాని ఎరువు తయారీ

ఇలా సేకరించిన చెత్తతో ఎరువు తయారుచేయడం సక్రమంగా అమలు కావడం లేదు. ప్రతీ సెగ్రిగేషన్ షెడ్డులో తడి, పొడి చెత్తలను వేరు చేసి వ్యర్థాల నుంచి కంపోస్టు ఎరువులను తయారు చేయాలి. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఈ ప్రక్రియ మెజారిటీ పంచాయతీల్లో అటకెక్కింది. ఫలితంగా ప్రస్తుతం ఇంటింట సేకరించిన చెత్తను చాలా వరకు గ్రామపంచాయతీల్లో ఒకేచోట కుప్పగా పోసి వదిలేస్తున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిల్వలు

మొదట్లో బహిరంగ ప్రదేశాల్లో వేసిన వారికి గ్రామల్లో కార్యదర్శులు జరిమానా విధించారు. కాలక్రమంలో చర్యలను గాలికి వదిలేయడంతో వీధుల్లో, కూడళ్లలో చెత్తనిల్వలు షరా మామూలయ్యాయి. దీంతోపాటు సేకరించిన చెత్తను ఎరువుగా తయారు చేసి ఆదాయం సమకూర్చడాన్ని కూడా పక్కన పెట్టేశారు. ఈ కారణంగా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు ట్రాక్టర్‌లో రోజు విడిచి రోజు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించడంతోపాటు వీధులలోని పలు కూడళ్లలో గుట్టలుగా పేరుకుపోయిన చెత్తను సైతం ట్రాక్టర్లలో సేకరించి గ్రామ శివారులో, వైకుంఠ ధామం నిర్మాణాల వద్ద డంప్ చేస్తున్నారు.

ఎరువు తయారీపై దృష్టిసారిస్తాం..



పంచాయతీలలో కంపోస్టు షెడ్లను సద్వినియోగం చేసుకుంటాం. సేకరించిన చెత్తను తడి, పొడిగా వేరు చేసి ఎరువు తయారీ చేపట్టేలా కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేస్తాం. గ్రీన్‌అంబాసిడర్ల తొలగింపుతో కొంత ఇబ్బందిగా మారింది. దీనిని కూడా అధిగమించి ఎరువు తయారీ అన్ని పంచాయతీల్లో కొనసాగేలా చర్యలు తీసుకుంటాం.

– చిరంజీవి, ఎంపీఓ, ఇల్లెందు

కార్మికుల కుదింపుతో..


ఖాళీగా ఉన్న ఎరువు తయారీ హౌజ్‌లు

పంచాయతీల్లో కంపోస్టు యార్డుల నిర్వహణ, పారిశుద్ధ్య పనులను మల్టీపర్పస్ వర్కర్లతో చేయించడం సాధ్యం కాదని గ్రీన్ అంబాసిడర్లను నియమించారు. వీరికి పంచాయతీ నుంచి ప్రతీ నెల రూ.5 వేలు చెల్లించారు. కానీ గత ప్రభుత్వం చరమాంకం నుంచి ఇప్పటివరకు పంచాయతీలకు ప్రభుత్వాల నుంచి నిధుల మంజూరు నిలిచిపోయింది. ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు ఉన్నా ఆ దిశగా అధికారులు దృష్టి సారించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తీవ్రస్థాయికి చేరాయి. దీనికితోడు మల్టీపర్పస్ వర్కర్లకు ప్రభుత్వం నేరుగా వేతనాలు చెల్లిస్తామని పేర్కొంటూ 500 జనాభాకు ఒక కార్మికుడే మాత్రమే ఉండాలని నిబంధనల విధించడం గ్రీన్ అంబాసిడర్లకు శాపంగా మారింది. దీంతో వీరి సహాయంతో కొద్దోగొప్పో ఎరువు తయారు చేస్తున్న ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది.

మంత్రి సీతక్కకు స్వాగతం


మంత్రి సీతక్కను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, నాయకులు

ఇల్లెందురూరల్: రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెం శివారులో గురువారం ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. పాల్వంచ నుంచి ఇల్లెందు మీదుగా హైదరాబాద్ వెళ్తున్న మంత్రి బొజ్జాయిగూడెం శివారు సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద ఆగారు. ఈ సందర్భంగా సీతక్కను సన్మానించిన ఎమ్మెల్యే పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కాంగ్రెస్ నాయకులు ఎస్‌కే.జానీ, దొడ్డా డానియల్, జాఫర్, మడుగు సాంబమూర్తి, చిట్టిబాబు, పింగళి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


మొక్క నాటుతున్న ఏరియా జీఎం శాలేంరాజు

సింగరేణి(కొత్తగూడెం): నాటిన ప్రతీ మొక్కను బాధ్యతగా సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని కొత్తగూడెం ఏరియా జీఎం ఎం.శాలేంరాజు అన్నారు. ఏరియా పరిధిలోని పెనగడప గ్రామంలో సీఅండ్‌ఎండీ ఆదేశాల మేరకు గురువారం ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసి, ఆ తర్వాత కొన్ని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంస్థ ప్రభావిత గ్రామాలను అభివృద్ధి పరచటంలో ముందుంటుందని, అదేవిధంగా పర్యావరణాన్ని పరిరక్షించటంలో ముఖ్య బాధ్యతగా భావించి ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. త్వరలో లైబ్రరీ సదుపాయం కూడ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కళావతి, ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ.రజాక్, ఎస్‌వోటూ జీఎం కోటిరెడ్డి, ఫారెస్ట్రీ మేనేజర్ డేవిడ్ అభిలాష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీరమేష్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఎన్విరాల్‌మెంట్ మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా..


విద్యుద్దీపాలు, తోరణాలతో అలంకరించిన దర్గా

- నేడు బేతంపూడి ఉర్సు వేడుకలు

టేకులపల్లి: కులమతాలకు అతీతంగా నిర్వహించే ఉర్సు వేడుకలకు మండలంలోని బేతంపూడిలోని హజరత్ సయ్యద్ జమాలుద్దీన్ బిహారీ బాబా దర్గా ఉర్సు వేడుకలు శుక్రవారం ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు ఉర్సు వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. దర్గా ఆవరణలో తోరణాలు కట్టి విద్యుద్దీపాలతో అలంకరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి మూడు రోజుల పాటు ఇక్కడే బసచేస్తుంటారు. ఉర్సు సందర్భంగా దర్గా వద్ద బస చేస్తే మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. శుక్రవారం రాత్రి 8 గంటలకు కొత్తగూడెంలోని సూపర్‌బజార్‌కు చెందిన సి.మాలిక్ నివాసం నుంచి పవిత్రమైన గంధాన్ని ఊరేగింపుగా తీసుకునిరావడం దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తోంది. ఈ గంధాన్ని దర్గాలో సమర్పించడంతో ఉర్సు వేడుకలు ప్రారంభమవుతాయి. వేడుకల్లో అన్నదానం తరువాత హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కళాకారుడు సయిద్ ఖాన్ ఆర్షి చేత ఖవ్వాలి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతీ సంవత్సరం సుమారు పది వేలకు పైగా భక్తులు ఈ వేడుకలకు తరలి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. వేడుకల సందర్భంగా దర్గా పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపట్టినట్లు టేకులపల్లి ఎస్‌ఐ పోగుల సురేష్ తెలిపారు.

సమ్మె నోటీస్ అందించిన జీపీ కార్మికులు


సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

టేకులపల్లి: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్ర,శనివారాల్లో టోకెన్ సమ్మె నిర్వహిస్తుండగా గురువారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు తెలంగాణ ప్రగతిశీల పంచాయతీ వర్కర్ల యూనియన్ (ఐఎఫ్‌టీయూ) మండల కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మూడు బిచ్చునాయక్ మాట్లాడుతూ.. తమ ఆరోగ్యాలను ఫణంగా పెట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే వారి సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వాలు శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా వారి శ్రమను కారు చౌకగా దోచుకుంటున్నాయన్నారు. మున్సిపాలిటీలో, పంచాయతీలో కార్మికులు ఒకే పని చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీలో రూ.16,500 చెల్లిస్తుంటే పంచాయతీ కార్మికులకు మాత్రం రూ.9,500 మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వేతనాలు కూడా ప్రతీ నెల చెల్లించకుండా నెలల తరబడి పెండింగ్ పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలిపి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జినక ప్రసాద్, బానోతు నాను, నజీమ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

దాడి ఘటనపై కేసు నమోదు

ఇల్లెందు: దాడి ఘటనలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఓ లాడ్జిలో బుధవారం రాత్రి క్రిస్మస్ సందర్భంగా పార్టీ చేసుకుని కిందకు వచ్చిన ఏ.సంపత్ తన మిత్రులపై లక్ష్మణ్ దాడి చేసినట్టు సంపత్ ఫిర్యాదు చేయగా ఎస్సై సందీప్ కేసు నమోదు చేశారు. అదేవిధంగా తాము అదే లాడ్జిలో పార్టీ చేసుకుంటుండగా తమపై కొంత మంది దాడి చేశారంటూ దుర్గాప్రసాద్ ఫిర్యాదు చేయగా ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విలీనసభను జయప్రదం చేయండి


సింగరేణి(కొత్తగూడెం): పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): ఈనెల 28న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే న్యూడెమొక్రసీ విప్లవ పార్టీల విలీనసభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.సంజీవ్ పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెం పట్టణంలోని రైటర్‌బస్తీలో సభ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... న్యూడెమొక్రసీ పార్టీ ప్రజలకోసం పనిచేస్తుందని, విద్యా, వైద్యం తదితర సౌకర్యాల కోసం కొట్లాడామన్నారు. పేదలకు పంచిన భూమిని నేడు కార్పొరేట్ శక్తులు ఖనిజ సంపదను దోచుకోవటం కోసం నూతన అటవీ సంరక్షణ నియమాలను తీసుకొచ్చి సైనిక బలగాలతో దాడులు, హింసిస్తూ ఎన్‌కౌంటర్లు చేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకలను నక్సలైట్ల పేరుతో నిర్బంధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, రామకృష్ణ, వెంకటేశ్, సాంబ, లక్ష్మీ, రాధమ్మ, కరుణ, నాగలక్ష్మీ, సంధ్య పాల్గొన్నారు.

జూలూరుపాడు: హైదరాబాద్‌లో ఈ నెల 28న జరిగే విలీనసభను జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్‌కె.ఉమర్ పిలుపునిచ్చారు. గురువారం జూలూరుపాడులో విలీనసభ పోస్టర్లను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వివిధ కారణాలతో విడిపోయిన రెండు సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ పార్టీలు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సభలో విలీన సభలో విలీనం కానున్నట్లు తెలిపారు. పార్టీ మండల కార్యదర్శి వల్లోజి రమేష్, నాయకులు వెంకటేశ్వర్లు, రాధాక్రిష్ణ, శేషాద్రి రాములు, వల్లపు శివ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టేకులపల్లి: సీపీఐఎంఎల్ (న్యూడెమొక్రసీ) పార్టీల విలీన సభను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని పాతర్లగడ్డలో నాయకులు ఎట్టి నరసింహారావు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. మండల నాయకులు మేకల వినోద్, తాటిబుచ్చి రాములు, మేకల వంశీ, పుల్లయ్య, పూనెం చుక్కయ్య, రమేష్, వెంకయ్య, స్వామి, లవన్ కుమార్ తదితరులు ఉన్నారు.


జూలూరుపాడులో..


టేకులపల్లి: పాతర్లగడ్డలో..

నిర్మాణం పూర్తయినా.. ప్రారంభానికి గ్రహణం

- నిరుపయోగంగా డైనింగ్ హాల్..

సుజాతనగర్: విద్యార్థులు ఆరుబయట భోజనాలు చేయకూడని సుజాతనగర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్మించిన డైనింగ్‌హాల్ నిరుపయోగంగా మారింది. హాల్ నిర్మాణానికి డీఎంఎఫ్ నిధులు రూ.20 లక్షలు కాగా 2020లో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో పనులు చేపట్టి రెండేళ్ల క్రితమే నిర్మాణం పూర్తి చేశారు. డైనింగ్‌హాల్ నిర్మాణం పూర్తయినా ఇంతవరకూ ప్రారంభించలేదు. దీంతో విద్యార్థులు ఆరుబయటే భోజనాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. హాల్ నిరుపయోగంగా మారిన నేపథ్యంలో లక్షలాది రూపాయలు వెచ్చించి ఎందుకు నిర్మించారంటూ తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హాల్‌ను ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలన్నారు.


నిరుపయోగంగా మారిన డైనింగ్ హాల్

భారతగడ్డపై ఎర్రజెండాకు వందేళ్లు

- సీపీఐ ఆవిర్భావ దినోత్సవం
- విస్తృతంగా ర్యాలీలు, సమావేశాలు



సుజాతనగర్: ర్యాలీలో మాట్లాడుతున్న సాబిర్‌పాషా

సుజాతనగర్: భారతదేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన ఏకైక పార్టీగా సీపీఐ నిలిచిందని, పార్టీ పేదల పక్షాన పోరాడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్‌పాషా అన్నారు. సీపీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో సీపీఐ కార్యాలయం నుంచి నాయకులగూడెం వరకు ప్రదర్శన చేపట్టి సాయుధ పోరాట యోధుడు కొమారి రామయ్య విగ్రహం వద్ద నాయకులు నివాళులర్పించారు. మండల కార్యదర్శి భూక్యా దస్రు, నాయకులు కొమారి హనుమంతరావు, పాదిల శ్రీను, జక్కుల రాములు, వెంకటేశ్వర్లు, భాగం శేషభూషణం, ధర్మారావు, బొడ్డు కేశవరావు పాల్గొన్నారు.

ఇల్లెందు: ఇల్లెందు పట్టణంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కె.సారయ్య పతాకాన్ని ఎగురవేసి సీపీఐ ఆవిర్భావ ఉత్సవాలను ప్రారంభించారు. నాయకులు బంధం నాగయ్య, డి. శంకర్, డాక్టర్ టి.సుధాకర్, ఉడుత ఐలయ్య, నజీర్ అహ్మద్, మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు, కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, దాసరి రాజారామ్, గుగులోత్ కృష్ణ, బొల్లి కొమురయ్య, కొరిమి సుందర్, దాట్ల శ్రీకాంత్, మంచాల వెంకటేశ్వర్లు, వడ్ల శ్రీనివాస్, బంటు యాదగిరి, తాండ్ర లక్ష్మీనారాయణ, రాజమౌళి, మోజెస్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఇమ్రాన్, భాస్కర్, చంద్రకళ, శ్రీలక్ష్మీ, రామకృష్ణ పాల్గొన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): కార్మిక ప్రాంతమైన రామవరం 10వ, వార్డ్‌లోని ఇందిరమ్మ కాలనీలో సీపీఐ శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మొదటి జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబిర్‌పాషా ఆవిష్కరించారు. వివిధ పార్టీలకు చెందిన పార్టీలో చేరగా వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మునిగడప వెంకటేశ్వర్లు, కంచర్ల జమలయ్య, పెయ్యాల రంగారావు, ఎస్కే.ఫహీమ్, ఉప్పతల శ్రీనివాస్, గుంజ వెంకన్న, శెట్టిరాజు, పల్లపు వెంకన్న, మార్తమ్మ, రాజేశ్వరీ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: భారత గడ్డపై ఎర్రజెండాకు వందేళ్ల చరిత్ర ఉందని, అనేక పోరాటాలతో హక్కులు సాధించుకున్న ఘనత ఎర్రజెండాకు ఉందని సీపీఐ మండల కార్యదర్శి గుగులోత్ రాంచందర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ జెండాను ఎగురవేసి కేక్ కట్ చేసి అందరికీ పంచారు. నాయకులు ఎజ్జు భాస్కర్, శ్రీను, వాసం భద్రయ్య, శ్రీరాములు, లక్ష్మణ్, సతీష్, రవీందర్, ప్రసాద్, రామారావు, నరేందర్, నరేష్, సోనీ, విజయలక్ష్మి, బిచాలి, అవంతిక, సీత పాల్గొన్నారు.

జూలూరుపాడు: సీపీఐ ఆవిర్భావం సందర్భంగా మండలకేంద్రంలో పార్టీ శ్రేణులు ఎర్రజెండా చేతబూని భారీ ప్రదర్శన నిర్వహించారు. పార్టీ జెండాను పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్ర కుమార్ ఆవిష్కరించి మాట్లాడుతూ... గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతీ కార్యకర్త కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఎస్కే. నాగుల్‌మీరా, యల్లంకి మధు, కళ్లోజి రజనీ, గార్లపాటి వీరభద్రం, వెంకటేశ్వర్లు, తూము కోటయ్య, వల్లమల్ల సామేలు, మధు, చాంద్‌పాషా, వీరస్వామి, ముత్తయ్య, సూర్యం, రాజు, శ్రీను తదితరులు ఉన్నారు.

ఇల్లెందురూరల్: మండలంలోని 21 పిట్ ఏరియాలో పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకుడు సారయ్య ఎర్రజెండాను ఎగురవేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు, పేద ప్రజల హక్కుల కోసం అహర్నిషలు పోరాడిందని, భవిష్యత్‌లోనూ పోరాడుతుందన్నారు. వడ్ల శ్రీనివాస్, ఐలయ్య, రాజారాం, మంచాల వెంకటేశ్వర్లు, గుగులోత్ కృష్ణ, సత్యనారాయణ, యాదగిరి, సిరిమల్ల భాస్కర్, ఖాసీం, ఇమ్రాన్, లక్ష్మీనారాయణ, రాఘవేందర్‌రావు, బాసిపాక రవి పాల్గొన్నారు.


ఇల్లెందులో..


జూలూరుపాడులో..


ఇల్లెందురూరల్: మాట్లాడుతున్న సారయ్య


టేకులపల్లిలో..


సింగరేణి(కొత్తగూడెం): 10వ వార్డ్‌లో..